# ప్రజాశక్తి

మంగళవారం 22 ఏప్రిల్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు


# భారీగా అనధికార లే అవుట్లు

## అమరావతి ప్రాజెక్టులతో ఊపందుకున్న లావాదేవీలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంది. రాజధాని ప్రాంతంలో భూ యజమానులు భారీగా ధరలు పెంచడంతో ఇతర ప్రాంతాల్లో కొనుగోళ్లు పెరిగాయి. రాజధానికి అనుబంధంగా ఔటర్ రింగు రోడ్డు, అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాదు-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, అమరావతికి రైల్వేలైను, అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, రాజధాని విస్తరణ పేరుతో మరో 44 వేల ఎకరాల భూమిని సమీకరణ ద్వారా ప్రభుత్వం రైతుల నుంచి తీసుకుంటుందని ప్రచారం జరగడంతో రెండు జిల్లాల పరిధిలో క్రయ విక్రయాలు ఊపందుకున్నాయి. రాజధాని పరిధిలోని మందడం, తుళ్లూరు, ఆనంతవరం సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో తప్ప మిగతా అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో లావాదేవీలు ఊపందుకున్నాయి.

తాడికొండ ప్రాంతంలో సిఆర్‌డిఎ అధికారులు ఇటీవల తొలగించిన లే అవుట్

గతేడాది కూడా రాజధాని అమరావతి గ్రామాల్లో రిజిస్ట్రేషన్ల సంఖ్య తక్కువగా నమోదు కాగా ఇతర ప్రాంతాల్లో కొనుగోళ్లు పెరిగాయి. తాజా రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడంతో పాటు రెండు జిల్లాల పరిధిలోకి పలు ప్రాంతాల్లో కొన్ని ప్రాజెక్టులు వస్తున్నాయన్న సమాచారంతో భూములు, ప్లాట్స్ కొనుగోలుకు బేరసారాలు పెరిగాయి. బయానా ఒప్పందాలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో పలు గ్రామాల్లో అనధికార లే అవుట్లు వెలుస్తున్నాయి. రాజధాని బయట భారీగా వ్యాపారం జరిగితే తమ పరిస్థితి ఏమిటని సిఆర్‌డిఎ అధికారులపై అమరావతి గ్రామాల రైతులు వత్తిడి తేవడంతో పలు గ్రామాల్లో అధికారులు అనధికార లే అవుట్లను కూల్చివేశారు. మారిన పరిస్థితులలో మళ్లీ అధికార లే అవుట్లు వెలుస్తున్నాయి. సిఆర్‌డిఎ అధికారులు వేర్వేరు పనులు పై బిజీగా ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇబ్బడి ముబ్బడి గా లే అవుట్లు వేస్తున్నారు. వీటికి అనుమతి లేకున్నా త్వరలో వస్తుందని నమ్ముతున్నారు.

పల్నాడు జిల్లాలో లే అవుట్లు ఎక్కువగా వెలుస్తున్నాయి. ప్రస్తుతం గుంటూరు జిల్లాలోని మేడికొండూరు, ఫిరంగిపురం, తాడికొండ, పెదకాకాని, గుంటూరు రూరల్, తెనాలి, దుగ్గిరాల, పొన్నూరు, చేబ్రోలులో గత మూడు నెలలుగా క్రయ విక్రయాలు ఊపందుకున్నాయి. పల్నాడు జిల్లాలో అమరావతి, క్రోసురూ, పెదకూరపాడు, సత్తెనపల్లి, నరసరావుపేట, మద్లపాడు, నాదెండ్ల, వినుకొండ, శ్యావల్యాపురం తదితర ప్రాంతాల్లో కొనుగోళ్లు పెరిగాయి. ధనికులు, బడా వ్యాపారులు, ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు, పేరుగాంచిన డాక్టర్లు, అధికారులు, బ్లాక్ మనీ అధికంగా ఉన్న వారే బినామీ పేర్లతో ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేస్తున్నారని, సామాన్య ప్రజలు భూములు కొనుగోలు చేసే అవకాశం లేకుండా పోయిందని చర్చ జరుగుతోంది.

మిర్చి రైతుల సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యేకు వివరిస్తున్న గోపాలరావు

# మిర్చి క్వింటాళ్‌కు రూ.5 వేల బోనస్ ఇవ్వాలి

## మాటలతో కాలయాపన సరికాదు - కలెక్టర్, ఎమ్మెల్యేకు రైతుసంఘం వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు నిలువునా ముంచుతున్నాయని, మద్దతు ధర పేరిట ఊరించి మోసం చేస్తున్నాయని ఎపి రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు విమర్శించారు. మిర్చి రైతులకు క్వింటాళ్‌కు రూ.5 వేలు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నరసరావుపేటలోని టౌన్‌హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పల్నాడు కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ మద్దతు ధర, మార్కెట్ ధరల మధ్య వ్యత్యాసాన్ని రైతుల ఖాతాకు జమ చేస్తామని కొంతకాలం, బోనస్ ఇచ్చే ఆలోచన చేస్తున్నామంటూ మరికొంత కాలం ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ రైతులను మోసం చేయడం సరికాదన్నారు. లక్షలాది రూపాయలు ప్రైవేట్ వ్యక్తుల వద్ద వడ్డీకి తెచ్చి పెట్టుబడులు పెట్టి, తెగుళ్ల బెడదను అధిగమించి పండించిన మిర్చికి మద్దతు ధర లేకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.11781 అసలు గిట్టుబాటు కాదని చెప్పారు. విదేశాలకు ఎగుమతులు తగ్గడంతో ధరల పతనం మొదలైందని, మరోవైపు ధరలు మరింత తగ్గుతాయనే ఆలోచనతో ఆయా కంపెనీలు కూడా కొనుగోళ్లు నిలిపివేశాయని చెప్పారు. ఈ నేపథ్యంలో మిర్చిరైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలని, లేకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు, నాయకులు బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

చేతబడి చేస్తుందనే భయంతో పక్కింటి మహిళను కత్తితో నరికి చంపటమే కాక, అడ్డు వచ్చిన ఆమె సోదరిని కూడా కత్తితో పొడిచి చంపడానికి యత్నించిన కేసులో తుళ్లూరులోని కొత్తూరుకు చెందిన షేక్.నాగుల్ మీరావలికి జీవిత ఖైదు, రూ.2వేలు జరిమానా విధిస్తూ గుంటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ సోమవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. హతురాలైన లాల్‌బికి తన ఇంటి పక్కనే నివసించే నిందితుడు షేక్ నాగుల్ మీరావలికి మధ్య స్థల వివాదం ఉంది. మంగళగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వీరి మధ్య సివిల్‌దావా కూడా నడుస్తున్న నేపథ్యంలో లాల్‌బి రాత్రిపూట తన ఇంటి ముందు మంట వేసి, జుట్టు విరబోసుకుని దాని చుట్టూ తిరుగుతూ పెద్దపెద్దగా అరుస్తూ ఉండటం నాగుల్ మీరావాలి గమనించి ఒకసారి దాడి చేశాడు. అయినా ఆమె తన ప్రవర్తన మారకపోవడంతో ఆమె తనపై చేతబడి చేస్తుందని అపోహకు గురై ఆ ఇంటిని ఖాళీ చేసి వేరే ఇంటికి మారాడు. అయినా భయం మాత్రం వీడలేదు. 2017 మార్చి 2న రాత్రి 8:30 గంటల ప్రాంతంలో లాల్‌బి తన తండ్రి మౌలాలి సాహెబ్ సోదరి రాజంబీలతో కలిసి ఇంట్లో ఉండగా నాగుల్ మీరావలి కత్తితో వచ్చి ఆమెను మెడ నరికి చంపాడు. అడ్డువచ్చిన సోదరి రాజంబీని కూడా కత్తితో మెడపై పొడిచాడు. చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో పరారయ్యాడు. లాల్ బి అక్కడే మృతిచెందగా రాజంబి ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకున్నారు. ఈ సంఘటనపై లాల్‌బి తండ్రి మౌలాలి సాహెబ్ ఫిర్యాదు మేరకు నాగుల్ మీరావలిపై హత్య, హత్యయత్నం నేరాల కింద తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ సుధాకర్‌రావు కేసు దర్యాప్తు జరిపి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బర్కత్ అలీ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. నాగుల్ మీరావలిపై నేరాలు రుజువు కావడంతో పైమేరకు న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## హత్యాయత్నం కేసులో ఏడుగురికి నాలుగేళ్ల జైలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

హత్యాయత్నం కేసులో ఏడుగురికి నాలుగేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ స్థానిక అడిషనల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె.మధుస్వామి సోమవారం తీర్పునిచ్చారు. 2021 జులైలో యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామంలో పంపు నీళ్ల పట్టుకునే విషయమై వివాదం నేపథ్యంలో బిరుదు రవి, బిరుదు అనంతపై అదే గ్రామానికి చెందిన కారుచోళ సుభాని, పెద్ద అంజయ్య, చిన్న కోటి లింగయ్య, మణికుమార్, బుజ్జి, పెద్ద కోటి లింగయ్య, హనుమంతరావు మరణాయుధాలతో దాడికి చేశారు. దీనిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి నాలుగేళ్ల జైలు, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## నిర్ణీత వ్యవధిలో శంకర్ విలాస్ బ్రిడ్జిని పూర్తిచేస్తాం

భూములు అప్పగించిన వారికి చెక్కుల పంపిణీ సభలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్


8లో

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

# రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి

## సదస్సులో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపు

ప్రజాశక్తి - పెదనందిపాడు

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. 'భారత రాజ్యాంగ పరిరక్షణ - మన కర్తవ్యం' అంశంపై స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సోమవారం సదస్సు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ డి.రమేష్‌బాబు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చాక భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రధానంగా లౌకిక రాజ్యాంగమని, ఏ మతానికీ ప్రాధాన్యం ఉండదని అన్నారు. అయితే దీనికి


2లో

## అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగర పాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలు ఇస్తున్న అర్జీల పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్, జిఎంసి బర్త్ అండ్ డెత్ విభాగం వద్ద గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఫోన్‌లో ప్రజల నుండి 15 ఫిర్యా దులు స్వీకరించారు.అనంతరం అనంతరం డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్‌లు గ్రీవెన్స్ ద్వారా ప్రజల నుండి 37 ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్‌ఓ డాక్టర్ రవిబాబు, బయాలజిస్ట్ రామారావు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## శాంతిభద్రతల విషయంలో రాజీపడొద్దు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు అరం డల్ పేట పోలిస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటంలో రాజీ పడవద్దని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. అరండల్ పేట సీ.ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఆరోగ్య రాజు సోమ వారం ఎమ్మెల్యే మాధవిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అరండల్ పేట పోలిస్ స్టేషన్ పరిధి నియోజక వర్గానికే కీలకమని, కాబట్టి శాంతి భద్రతలు సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రజల భద్రతే ముఖ్యమని పోలిస్ స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల సున్నితముగా ప్రవర్తించి, ఫ్రెండ్లీ పోలిసు అనిపించుకోవాలని సూచించారు. ఆకతాయిలు, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కరస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

## ప్రాడిజి విద్యాలయ్‌లో వేసవి శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

బుడంపాడులోని ప్రాడిజి విద్యాలయ్ సిబిఎస్‌ఈ స్కూల్‌లో పరిసర గ్రామాల విద్యార్థులకు ఏప్రిల్ 25 నుండి మే 24వ తేదీ వరకూ వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు స్కూల్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు.సోమవారం స్కూల్లో వేసవి శిక్షణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. నాల్గవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు అనుభవజ్ఞులైన శిక్షకులతో వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని డైరెక్టర్ తెలిపారు. ప్రిన్సిపాల్ వై.రథిని చౌదరి మాట్లాడుతూ ఉదయం 7.30 గంటల నుండి 10.30 వరకూ జరిగే ఈ కార్యక్రమంలో మెంటల్ మ్యాథ్స్, పబ్లిక్ స్పీకింగ్, చేతిరాత, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, చెస్, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, ఖోఖో, తైక్వాండో, ఆర్టిఫీషి యల్ ఇంటిలిజెన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, వెస్ట్రన్ డ్యాన్స్ అంశాల్లో శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కరస్పాం డెంట్ సూర్యకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి

(మొదటి పేజీ తరువాయి)

విరుద్ధంగా కేంద్రంలోని బిజెపి మతాలను రెచ్చగొడుతూ మైనార్టీలపై దాడులను ప్రోత్సాహిస్తోందని విమర్శించారు. జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణ భారతదేశానికి అన్యాయం చేసే ప్రతిపాదనలను చేస్తోందని వివరించారు. గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాష్ట్రాలపై పెత్తనం చేస్తోందన్నారు. ఈ విధానాలను అందరూ వ్యతిరేకించాలని చెప్పారు. గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం (గుంటూరు) మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపా చట్టం పేరుతో దేశభక్తులను అరెస్టు చేసి ఏళ్ల తరబడి జైళ్లలో ఉంచుతుందని చెప్పారు. రిజర్వేషన్లకు ప్రమాదం సంభవిస్తుందని, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ రిజర్వేషన్లకు తిలోదకాలు ఇస్తోందని అన్నారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయిని మక్కెన జవహర్‌రాణి ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.వెంకట శివరావు, జె.రామారావు, పి.భువనేశ్వరి, షేక్ షమీ, ఎం.లక్ష్మి, జ్యోతి కుమారి, జి.రమేష్, నూరుబాష సుభాని సాహెబ్, కె.వెంకట సుబ్బారావు, ఎన్.రాజేంద్ర, పి.సుధీర్, పున్నారావు, పి.హరిబాబు, కె.చందర్రావు, సుభాని, సరళ, జి.మోహన్‌రావు, పి.పోతురాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

# విద్య ద్వారానే మానవ వికాసం

### గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి

ప్రజాశక్తి -గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ రమణ యశస్వి

మనిషిని అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు నడిపించే విద్య ప్రపంచ చరిత్ర గతిని మార్చి వేస్తోందని గుంటూరు ప్రభుత్వ వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ రమణ యశస్వి పేర్కొన్నారు. స్థానిక బాలానంద కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న బ్రాడీపేట, కృష్ణ నగర్ లోటస్ ఆధ్యా పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు "ఆధ్యాస్ కార్నివాలి" పేరుతో కృష్ణనగర్ లోటస్ ఆధ్యా పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన గావించి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవాలంటే విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకొని ఏకాగ్రత, కఠోరశ్రమతో సాధించుకోవాలన్నారు. విద్యార్థుల శాస్త్రీయ ఆలోచనలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. విద్యా బోధనతోపాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి మానవీయ విలువలు, కంప్యూటర్, క్రీడలు, సాంస్కృతిక అంశాలలో ప్రోత్సహించాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన పాలకమండలి అధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఏడు దశాబ్దాల నుండి బాలానంద కేంద్రాల ద్వారా వేలాది మందిని క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దినట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ అంశాలలో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు అతిధులచే ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి నడింపల్లి వెంకట గురుదత్, సహాయ కార్యదర్శి కె ఎస్ ఆర్ కుటుంబరావు, కరస్పాండెంట్ పరుచూరి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ యడ్లపల్లి ఉమాదేవి, కేతరాజు రామ్ సుభాష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన భూమి రైతుకు అప్పగింత

### తొమ్మిదేళ్ల సమస్యను పరిష్కరించిన తహాశీల్దార్ కెవి గోపాలకృష్ణ

ప్రజాశక్తి - తెనాలి

**ఆయన ఓ రైతు. వ్యవసాయం తప్ప మరో ఆధారం లేని ఆయన తాతల తండ్రుల నాటి నుంచి భూమిని కాపాడుకొస్తున్నాడు. తన ముగ్గురు కుమారులకు పంచి, మిగిలిన భూమిని తన పేరున ఉంచుకున్నాడు. కానీ కొడుకు వక్ర బుద్ధితో తండ్రి పేరున ఉన్న భూమిని సైతం ఆక్రమించాడు. ఎట్టకేలకు తహసీల్దార్ చొరవతో రైతు సమస్యకు పరిష్కారం లభించింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.**

రూరల్ గ్రామం పెదరావూరుకు చెందిన రైతు దావులూరి శివరామ ప్రసాద్ కు కొంత భూమి ఉంది. తన ఇష్ట పూర్వకంగా కుమారులకు పంచగా మిగిలిన 3.18 ఎకరాలను తన పేరున ఉంచుకున్నాడు. కానీ దానిని కూడా ఆక్రమించే ఉద్దేశంతో ఆయన మూడవ కుమారుడు రికార్డులను సైతం తారుమారు చేశాడు. 2013లో జరిగిన ఈ ప్రక్రియను శివరామ ప్రసాద్ 2016 లో గుర్తించాడు. వెంటనే అప్పటి తహసిల్దార్‌ను కలిసి సమస్య పరిష్కరించాల్సిందిగా కోరారు. సరి చేస్తామన్న అధికారులు పట్టించుకోలేదు. తాజాగా రెండు నెలల క్రితం పి జి ఆర్ ఎస్ లో తహాశీల్దార్ కె.వి గోపాలకృష్ణకు వినతి పత్రం సమర్పించాడు. వెంటనే స్పందించిన ఆయన భూమిని పరిశీలించారు. భూమిని ఆక్రమించిన వ్యక్తిని పిలిపించి, మాట్లాడే ప్రయత్నం చేసినా అతను స్పందించలేదు. శివరామ ప్రసాద్ సమర్పించిన ఆధారాలతో రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. హక్కుదారు శివరామ ప్రసాద్ గా నిర్ధారించారు. ఆ మేరకు రికార్డులను సరిచేసి రైతు సమస్యను పరిష్కరించారు. సోమవారం జరిగిన పి జి ఆర్ ఎస లో రైతు శివరామ ప్రసాద్ తహాశీల్దార్ గోపాలకృష్ణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

తహసిల్దార్ కు కృతజ్ఞతలు చెబుతున్న రైతు

### తహాశీల్దార్ స్పందన గొప్పది : డి.శివరామప్రసాద్

నా భూమిని నా కొడుకే ఆక్రమించాడన్న విషయం 2016 లో గుర్తించాను. గతంలో ఏ అధికారీ పట్టించుకోలేదు. వాళ్ల చుట్టూ తిరగినప్పటికీ. అయితే రెండు నెలల క్రితం తహాశీల్దార్ గోపాలకృష్ణకు విషయం వివరించి న్యాయం చేయాల్సిందిగా కోరాను. ఆయన వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించి నా భూమిని నా పేరుట అప్పగించారు. నిస్వార్ధంగా స్పందించిన తహాశీల్దార్ కు కృతజ్ఞతలు.

## 21వ తేదీ వచ్చినా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలేవి?

**ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా**

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో ఏప్రిల్ 21వ తేదీ వచ్చినా కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు జమ కాలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా ఒక ప్రకట నలో పేర్కొన్నారు. చాలీ చాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు జమ కాకపోతే కుటుంబం ఆర్థికంగా మరింత ఇబ్బంది పడుతుంద న్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వేతనాలు జమ చేయా లని కోరారు. అలాగే రానున్న రోజుల్లో క్రమం తప్పకుండా ఒకటో తేదీన జీతాలు జమ చేయాలని కోరారు. లేదా ప్రభుత్వ ఉద్యోగు లకు, కాంట్రాక్టు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు చెల్లించే విధంగా చట్టం తేవాలని కోరారు.

## తహాశీల్దార్ పిజిఆర్‌ఎస్‌లో 7 అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కాల వేదికలో ఏడు అర్జీలు దాఖలైనట్లు తహాశీల్దార్ కె వి గోపాలకష్ణ చెప్పారు. ఏడు అర్జీలు రెవెన్యూ శాఖలో సర్వేకు సంబంధించినవేనని, సర్వేయర్ సహకారంతో వాటిని పరిష్కరిస్తామన్నారు. అలాగే నందివెలుగు గ్రామానికి చెందిన దయామణి, మరి కొంతమంది మహిళలు మురుగు నీటిపారుదలకు ఇబ్బందికరంగా ఉందని సరి చేయించాల్సిందిగా కోరునట్లు తెలిపారు. విషయాన్ని ఎంపీడీవో దష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పెన్షనర్స్ వారి సమస్యలను వివరించారని, వాటిని జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళ్ళనున్నట్లు తహాశీల్దార్ తెలిపారు.

**మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**
**ఓ.యస్.నెం. 635/2024**

బిట్వీన్
అట్లూరి విజయలక్ష్మి ....వాది
ఎదిరి
ఉయ్యూరు సాంబిరెడ్డి .... ప్రతివాది
టు,
ఉయ్యూరు సాంబిరెడ్డి, తండ్రి : శ్రీమన్నారాయణరెడ్డి, చుండూరు పోస్టు, మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలోను మరియు ఐ.ఎ. 1801/2024లో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 23-4-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది : 23-4-2025

**శ్రీ చిట్టా విజయభాస్కరరెడ్డి,**
**వాది తరపు న్యాయవాది,**
సత్తెనపల్లి **సత్తెనపల్లి. - 522403.**
**సెల్ : 9440226993.**

# అగ్ని ప్రమాదంలో రూ.9 లక్షల బొమ్మలు బూడిద

షాపులో చెలరేగిన మంటలు

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

పట్టణంలోని సుభాని నగర్ మొదట్లో ఉన్న బొమ్మలు అమ్మో షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల సోమవారం ఉదయం 6.30 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. మంటలు వ్యాప్తి చెంది షుమారుగా 9 లక్షల విలువైన బొమ్మలు కాలి పోయాయి. ఈ మంటలు ప్రక్కలకు వ్యాపించి బార్బర్ షాపులో ఏసికి పొగ చెలరేగిన మంటలను ఆర్పారు. ఎదురుగా ఉన్న కిరాణా షాపు యజమాని షాపును తెరిచే సమయంలో ఎదురు దుకాణం నుంచి పొగ రావడం గమనించి షాప్ యజ మానికి, ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చేసినట్లు తెలిపారు. ఫైర్ సిబ్బంది సమా చారం అందుకుని సంఘటనా స్థలానికి వచ్చి మంటలు ఆర్పీ వేశారు. పక్కన ప్రముఖ చిన్న పిల్లల హాస్పిటల్ ఉంది. చిన్న పిల్లలకు సంబంధించిన బొమ్మలు అమ్ముతుం టారు. సంఘటనా స్థలంలో తహశీల్దార్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు దగ్గరుండి పర్యవేక్షిచారు. అందేల సుమంత్, కోటిబాబు షాప్ యజమాని మాట్లాడుతూ మొత్తం మూడు దుకాణాల్లో రెండు పూర్తిగా కాలిపోయాయన్నారు. సుమారు రూ.59 లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయని బాధను వ్యక్తం చేశారు. అగ్నిమాపక అధికారి కె.కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సకాలంలో తాము అక్కడకు చేరుకుని మంటలు ఆర్పడంతో చాలా వరకు సరుకు కాలిపోలేదన్నారు. రూ.9 లక్షల విలువైన సరుకు కాలిపోయిందన్నారు. ప్రమాదానికి కారణాలు విచారిస్తున్నామన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాశక్తి - మేడికొండూరు**

మండలంలోని పేరేచర్ల ఎల్ఎన్ఎస్ కాలనీలో సోమ వారం ఆపిల్ హైస్కూల్ బిల్డింగ్ వెనుకవైపు గుర్తు తెలియని వ్యక్తి పురుగుల మందు తాగి బలవన్మరణం చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. మృతుడు తెల్ల లుంగీ, తెలుపు రంగు చొక్కా ధరించి ఉన్నాడు. సుమారు 60 సంవత్స రాల వయసు కలిగి ఉంటాడు. కలరు చామనఛాయ. మృత దేహం పక్కనే పురుగుల మందు డబ్బా ఉంది. మృతుని వివ రాలు తెలిసినవారు మేడికొండూరు పోలీస్ స్టేషన్‌లో సంప్ర దించాలని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్స్ అయినటువంటి 1) ఉటుకూరి జయశ్రావణి భర్త : ఉటుకూరి వెంకట నాగరాజ కుమార్, నర్సరావుపేట మరియు 2) అయినవోలు ఎల్.వి.బి.ఎన్. కాత్యాయని, భర్త : రవికుమార్, నర్సరావుపేట వారు ఇచ్చిన సమాచారం ప్రకారం తెలియపర్చునది.

ఈ దిగువ ఉదహరింప బడినటువంటి షెడ్యూల్ దాఖలా ఆస్థి, నరసరావుపేట వాస్తవ్యురాలైన శ్రీమతి శనగవల్లి లక్ష్మి, భర్త : లక్ష్మీనారాయణ, నర్సరావుపేట వారి స్వార్జితపు ఆస్థియై ది. 30-6-2019వ తేదీ దస్తావేజు నెం. 7854/2017 ద్వారా విక్రయం పొంది స్వర్ణ సంపూర్ణ హక్కులతో అనుభవించు కొనుచున్నారు. వారి కుటుంబ అవసరాల నిమిత్తం సదరు ఆస్తిని అమ్మచూపగా, మా క్లయింట్స్ అయినటువంటి ఉటుకూరి జయశ్రావణి, అయినవోలు ఎల్.వి.బి.ఎన్. కాత్యాయిని గారు కొనుగోలు చేయుటకు అంగీకరించి, అగ్రిమెంటు పొందివున్నారు. సదరు ఆస్తిపై ఎవరికైనా హక్కులు గలవు అని కానీ, తనఖాలు, మరియు ఏ రకమైన అన్యాక్రాంతములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపుగా మా క్లయింటుకు గానీ, ఈ దిగువ ఉదహరించబడిన అడ్రస్‌నకు గానీ, వ్రాత పూర్వకమైన ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనియెడల ఎవరికీ, ఎటువంటి అన్యాక్రాంతములు లేవని, సదరు ఆస్థిపై ఎటువంటి దావాలు, తగాదాలు, పేచీలు గానీ లేవని గ్రహించి మా క్లయింటు విక్రయ దస్తావేజును పొందగలరు. తదుపరి వచ్చునటువంటి ఆక్షేపణలకు మా క్లయింట్స్ హక్కులకు భంగం కలిగించదు.

**షెడ్యూలు**

**ఏ - షెడ్యూలు :-** నరసరావుపేట (రి.డి.) డిటో (స.డి.) నరసరావుపేట మున్సిపల్ ఏరియాలోని కరెంటు ఆఫీసు రోడ్డులో గల నా స్వాధీనహక్కు భుక్తములలో గల ఆస్తి వివరం.

నరసరావుపేట మున్సిపల్ పాతవార్డు 1, కొత్తవార్డు 2, పాతసర్వే డి.నెం.355ఎ రు, టి.యస్.నెం.209/3 రు, బ్లాక్ నెం. 1/2 రు, అసెస్మెంట్ నెం. 1573 రు, ప్రస్తుత అసెస్మెంట్ నెం. 1024016222 రు, డోరు నెం.2-3-53 రుగా గల స్థలముకు హద్దులు.
తూర్పు : మున్సిపల్ రోడ్డు హద్దు - అ 92-0లు
దక్షిణం : మున్సిపల్ వారి ఖాళీ స్థలం హద్దు, సాయి లక్ష్మీ టవర్స్ అపార్టుమెంటు హద్దు మా స్వంత గోడ హద్దు - అ 183 లు
పడమర : బరన్‌పేట వెళ్ళు మున్సిపల్ రోడ్డు హద్దు -అ. 99-0 లు
ఉత్తరం : సింధు స్కూల్ ఆస్తి హద్దు, వగైరాలు మా స్వంత గోడ హద్దు అ. 184-0 లు

ఈ హద్దుల మధ్యన గల చ.గ. 1947 లు చదరపు గజములకు సరియగు 1635.48 చ.మీ.ల స్థలములో సమిష్టిన అనిర్ధిష్ట అవిభాజ్య భాగపు భాగసరి హక్కు క్రింద రాబడిన చ.గ.118 లు కు సరియగు 98.65 చ.మీ.ల స్థలము ...

**బి-షెడ్యూలు: -** పై తెలిపిన . 1947 లు పంతొమ్మిది వందల నలభై ఏడు చదరపు గజములకు సరియగు 1635.48 చ.మీ.ట స్థలములో సమిష్టిన అనిర్ధిష్టపు అవిభాజ్య భాగపు హక్కు క్రింద రాబడిన చ.గ.118 లుకు సరియగు 98.65 చ.మీ.ల స్థల భాగహక్కున్నూ, మరియు పైన తెలిపిన మొత్తం స్థలములో " అను పేరు గల అపార్టుమెంటులోని గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోరులోని ఫ్లాట్ నెం. 102,202 ర్లు (డూప్లెక్స్) కు హద్దులు.
తూర్పు : ప్లాటు నెం. 102,202 ర్లుకున్నూ, 104.204ర్లు మధ్య గల కామన్ కారిడార్ హద్దు
దక్షిణం : ఫ్లాటు నెం. 102,202 ర్లుకున్న, 101,201 ర్లుకు మధ్య గల ఓపెన్ ఏరియా మరియు లిఫ్టు హద్దు
పడమర :గుప్తా ప్యాలెస్ " వారి ఓపెన్ ఏరియా హద్దు
ఉత్తరం : గుప్తా ప్యాలెస్ " వారి ఓపెన్ ఏరియా హద్దు

**D.BUJJI BABU,**
**ADVOCATE, NAARASARAOPET,**
**CELL NO: 9515204071**

## లారీ ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

**ప్రజాశక్తి - వెల్దుర్తి**

వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు చెక్‌పోస్ట్ సమీపంలో సోమవారం రోడ్డుప్రమాదం జరిగింది. బైక్ ను లారీ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. బైక్‌పై వెళ్తున్న దావుపల్లికి చెందిన శ్రావణ్నాయక్, రమావత్ చంద్రు నాయక్‌ను అతివేగంగా వస్తున్న సిమెంట్ లారీ ఢీకొట్టింది. క్షత గాత్రులను మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇరువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ప్రకటన**
**మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**H.M.O.P.No. 70/2024**

**బిట్వీన్:-**
**పెంద్ర మణి ...పిటీషనర్**
**మరియు**
**పెంద్ర వెంకటేష్**
**S/o. కోటేశ్వరరావు**
**R/o. D.No: 5-2777/2**
**ఆత్మకూరు గ్రామం,**
**మంగళగిరి మండలం,**
**గుంటూరు జిల్లా. ...రెస్పాండెంట్**

పై నెంబరు Divorce O.P లో పై రెస్పాండెంటుకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను ఉద్యేశ్య పూర్వకంగా తీసుకొనక దురుద్దేశ్యముతో కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఆర్డరుపై రెస్పాండెంటు హాజరు నిమిత్తము **ది. 08-05-2025వ సం॥రం తేదీకి** వాయిదా వేసినారు. కావున సదరు రెస్పాండెంట్ స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఆరోజు **ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**P.V. Satyanarayana,**
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
తేది:22-04-2025 సెల్: 99633 46059

## అనుమానాస్పద స్థితిలో ఎఆర్ కానిస్టేబుల్ కూచిపూడి క్రాంతికుమార్ మృతి

**ప్రజాశక్తి - చేబ్రోలు**

క్రాంతికుమార్ (ఫైల్)

ఎఆర్ కానిస్టేబుల్ అను మానాస్పద మృతిపై కేసు నమోదు చేసినట్లు చేబ్రోలు ఎస్సై డి వెంకటకష్ణ తెలిపారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలోని వడ్ల మూడి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కూచిపూడి క్రాంతి కుమార్ గుంటూరు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్మ్డ్ రిజర్వ్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడని తెలిపారు. 11ఏళ్ల కిందట తెనాలికి చెందిన ప్రవీణతో వివాహం జరుగింది. వీరికి ఇద్ద రు మగపిల్లలు సంతానం. ప్రస్తుతం గుంటూరు చుట్టు గుంట ప్రాంతంలోని కెవిపి కాలనీ దగ్గరలో నివసిస్తున్నారు. గుడ్ ఫ్రైడే రోజు గుంటూరు నుండి వడ్లమూడి గ్రామానికి బైక్‌పై బయలుదేరిన క్రాంతికుమార్ నారాకోడూరు సమీపంలో రోడ్డు ప్రక్కన పడి పోవడంతో వడ్లమూడి డివిసి ఆసు పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం గుంటూరు లలిత ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. తన భర్త శరీరంపైన ఎటువంటి గాయాలు లేకపోవటంతో మృతు ని భార్య విచారణ చేసి న్యాయం చేయమని చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేబ్రోలు ఎస్ఐ దండ వెంకటకృష్ణ కేసును నమోదు చేశారు.

## భర్త వేధింపులతో ఆత్మహత్య

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

భర్త వేదింపులు తాళలేక వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం కంటెపూడీలో సోమవారం జరిగింది. గుంటగాని శిరీషా (36) ఇంట్లో ఉరి వేసు కుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శిరీషా, వేణు అలియాస్ వేమయ్య భార్యాభర్తలు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసైన వేమయ్య తరచూ భార్యను డబ్బు ఇవ్వమని వేధించేవాడు. వేధింపులు తాళలేక శిరీషా ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసిం దన్నారు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి తండ్రి చెరుకూరి నెహేమియా ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ షేక్ అమినుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుటుంబ కలహాలతో ఆత్మహత్య

**ప్రజాశక్తి - విజయపురిసౌత్**

కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘ టన మాచర్ల మండలం భైరవుని పాడు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.భైరవుని పాడు కు చెందిన సిరికొండ హనుమంతరావు(38) కు 20 ఏళ్ల క్రితం గుత్తికొండ కు చెందిన సునీతతో వివాహమైంది.ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భార్య, భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుం డటంతో భార్య నెల కిందట భర్త, పిల్లలను వదిలి గుత్తికొండలోని తల్లి ఇంటికి వెళ్ళిపోయింది. వారం కిందట హనుమంతరావు తన ముగ్గురు కుమార్తెలను తీసుకొని తన భార్య దగ్గరకు వెళ్లి ఇంటికి రావాలని అడిగాడు. భార్య సునీత అంగీకరించలేదు.దీనితో కలత చెందిన హను మంతరావు సోమవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ తెలిపారు.

**ఒరిజినల్ దస్తావేజు పోయినది**

హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్ర కాపురస్తులైన పన్యారం సత్యమోహన్ కృష్ణ తండ్రి పన్యారం వెంకటకృష్ణ శాస్త్రి గారికి చెందిన దస్తావేజు భువనగిరి జిల్లా సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెంబర్ 2329/2021 గుంటూరు నగరం లోని అరండల్‌పేటలో జిరాక్స్ నిమిత్తం బండిమీద వెళ్ళుచుండగా మార్గం మధ్యలో ఒరిజినల్ దస్తావేజులు ఉన్నసంచి బండిమీద నుంచి జారి పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు లేదా ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు

**ఇట్లు**
**పన్యారం సత్య మోహనకృష్ణ, తండ్రి వెంకట కృష్ణశాస్త్రి**
**డోర్ నెంబర్: 1-1-29/278**
**జై జవాన్ కాలనీ, కపర,**
**హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం**
**సెల్ నెంబర్: 9154939579**

**ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి**

పల్నాడు జిల్లా అమరావతి మండలం ధరణికోట గ్రామానికి చెందిన షేక్ చిన్న మస్తాన్ తండ్రి రాణా హుస్సేన్ కు చెందిన ఒరిజినల్ రిజిస్టార్ సేల్ డీడ్ నెంబరు86/1984 డి.నెంబర్ 337.A కు సంబంధించి 0.80 సెంటులకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని వ్యక్తిగత పనులు నిమిత్తం ధరణికోట గ్రామం నుండి అమరావతి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గ మధ్యలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు అందించగలరని కోరుతున్నాము.

**ఇట్లు**
**షేక్. చిన్న మస్తాన్ తండ్రి రాణా సాహెబ్**
**ధరణికోట గ్రామం, అమరావతి మండలం**
**పల్నాడు జిల్లా. ఫోన్ నెంబర్:9000165562**

**దస్తావేజులు గురించి ప్రకటన**

S.U.V.N.S.లక్ష్మి, W/o కిరణ్‌భాను, R/o Flat No.202, ద్వారాకామాయి అపార్ట్‌మెంట్స్, 1వ లైన్, పాత పట్టాభిపురం అను నేను యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా...

నా మామగారైన నిశ్శంకరరావు వెంకటరత్నం గారు, లాం గ్రామం, డి.నెం.311/బిలో 200 గజాల స్థలమును ది.19-04-1994 సం॥లో దస్తావేజు నెం. 487/1994 ద్వారా కొనుగోలు చేయడమైనది. సదరు మా మామగారు వారి ఆస్తులను గురించి ఒక వీలునామా ది. 01-08-2004న వ్రాసి ది. 06-08-2004న మరణించినారు. తదుపరి వారి మధ్య కుదిరిన ఒక అంగీకారపత్రం ద్వారా నా భర్త గారికి వచ్చిన హక్కు ద్వారా సదరు ఆస్తిని గురించి నా భర్తగారు నాకు ది. 06-12-2006 సం॥లో దస్తావేజు నెం. 5183/2006 ద్వారా గిఫ్ట్‌డీడ్ వ్రాసినారు.

నా భర్తగారు ది. 10-04-2025వ తేదీన కొన్ని దస్తావేజులు మరియు లింకు దస్తావేజు నెం.487/94 ను నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో పనిమీద వెళ్ళి అక్కడ పని పూర్తి చేసుకొని గోరంట్ల వైపు వెళ్తుండగా సదరు పేపర్లు వున్న కవరు పడిపోయినది. మేము వెంటనే ప్రయాణించిన మార్గంలో వెతికిననూ కనిపించ లేదు. కావున సదరు పేపర్లు వున్న కవరు మరియు లింకు దస్తావేజు నెం. 487/1994 (of SRO Tadikonda) ఎవరికైనా దొరికినచో తెచ్చి ఇవ్వగలరని కోరుతున్నాను. అట్లు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

**ఇట్లు**
**S.U.V.N.S.లక్ష్మి, W/o కిరణ్‌భాను,**
**1వ లైన్, పాత పట్టాభిపురం, గుంటూరు.**
**సెల్ నెం.9908824388**

**TENALI MUNICIPALITY**

**E-procurement Short Tender & Tender Notice**
**E-procurement Short Tender & Tender notice No. 03/2025-26/**

15th FC Grant & General Funds Online tenders are hereby invited from the contractors/ contracting agencies for tender Works :23 for Estimate amount Rs. 379.49 Lakhs. The tender document is available for download from Dt:21.04.2025 (11.30am) onwards and last date for bid submission for tender is on 28-04-2025 (01.30pm) & 05-05-2025(04.30pm), Further details can be seen at □e□ procurement marketPlace i.e., □www.apeprocurement.gov.in□.

**Sd/- COMMISSIONER**
**TENALI MUNICIPALITY**

**పొన్నూరు పురపాలక సంఘము**

**ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు**

**ఆర్.సి.నెం.528/2020/ఇ1** **తేది. 21-04-2025**

పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘ నిధులతో వివిధ ప్రదేశములలో సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు, గ్రినరీ మరియు వాటర్ సప్లయి పనులకు అర్హత కలిగిన రిజిస్ట్రర్ కాంట్రాక్టర్స్ నుండి ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

**పనుల సంఖ్య: 38** **అంచనా.విలువ : రూ.4.35 కోట్లు**

1. బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్ ప్రారంభ తేదీ మరియు సమయము : 21-04-2025, మ॥ 4.00ల నుండి
2. బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్ నకు చివరి తేదీ మరియు సమయము : 06-05-2025, మ॥ 4.00ల వరకు
3. టెండర్లు ఓపెనింగ్ తేది మరియు సమయము : 06-05-2025, సా॥ 4.30లకు

మిగతా వివరములకు %WWW.tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

**సం॥ కమీషనరు,**
**పొన్నూరు పురపాలక సంఘం.**

## సివిల్స్ ఉచిత శిక్షణకు 13 మంది ఎంపిక

**ప్రజాశక్తి - వినుకొండ**

ప్రవేశ పరీక్ష ఆధారంగా సివిల్స్ ఉచిత శిక్షణకు 13 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎంపికైన వారిని సోమవారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో సత్కరించి మాట్లాడారు. మంచి లక్ష్యం కోసం కలిసి వస్తున్న లక్ష్మయ్య ఐఎఎస్ స్టడీ సర్కిల్ అధినేత డాక్టర్ లక్ష్మయ్యను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. శిక్షణ బాధ్యతలు వారు చూస్తారని, వసతి, భోజనం శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తామని చెప్పారు. వీరికి మళ్లీ 6 నెలలు, ఏడాదికి పరీక్షలు ఉంటాయని, ప్రతిభ ఆధారంగానే కొనసాగింపు ఇస్తామని చెప్పారు. గతంలో లక్ష్మయ్య వద్ద సివిల్స్, గ్రూప్స్ శిక్షణ తీసుకున్న అనేకమంది ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారని చెప్పారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా సహకారం తీసుకునే వారు మళ్లీ ఈ సమాజానికి ఉపయోగపడాలనేది తన కోరికన్నారు. జీవితాల్లో స్థిరపడిన తర్వాత ఆదాయంలో కొంత సేవకు ఇవ్వడం, నిజాయతీగా ఉండడం ముఖ్యమన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో మోడల్ స్కూల్ విద్యార్థినికి 566వ ర్యాంకు

**ప్రజాశక్తి - క్రోసూరు**

స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో ఇటీవల ఇంటర్ పూర్తి చేసిన మాలావత్ వైష్ణవిబాయి జెఈఈ మెయిన్స్‌లో ఓవెన్ కేటగిరిలో 566వ ర్యాంక్ సాంధించినట్లు ప్రిన్సిపాల్ మేరీ సూజన్ తెలిపారు. వైష్ణవిబాయి మరెన్నో విజయాలు సాధించి, ఉన్నత స్థానానికి ఎదగాలని, తనలాంటి విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో 'వాగ్దేవి' ప్రతిభ

### 650 వ ర్యాంక్ సాధించిన రాట్ల జాస్పర్

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో నరసరావుపేట వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాట్ల జాస్పర్ జాతీయ స్థాయిలో 650వ ర్యాంక్ సాధించినట్లు కళాశాల సెక్రటరి-కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు సోమావరం తెలిపారు. తమ విద్యార్థులు ఆకుల సాయి 1200వ ర్యాంకు, గుండాల సిరి 1545, కొలకోట్ల మహేష్ 4155, రామవత్ మోహన 5250, గుండాల యువరాజ్ 7245వ ర్యాంక్‌లు సాధించి అడ్వాన్స్‌డ్ పరీక్షలు రాసేందుకు అర్హత సాధించినట్లు చెప్పారు. వీరందరికీ టాప్ ఎన్ఐటిలు, ట్రిబుల్ ఐటిలలో టాప్ 20 కళాశాలలలో సీట్లు సాధిస్తారని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల డైరెక్టర్లు కాట్ల రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి అచ్యుతరావు పాల్గొన్నారు.

# ఇసుక నిల్వకు స్టాక్ పాయింట్లను గుర్తించండి : కలెక్టర్

ఇసుకపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

వర్షా కాలంలో ఇసుక తవ్వకాలు నిలిచిపోనున్న నేపథ్యంలో జూన్ 1 నాటికి జిల్లాలో 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక నిల్వకు స్టాక్ పాయింట్లను గుర్తించాలని, అన్ని స్టాక్ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇసుక రీచ్‌లలో తవ్వకాల కోసం ఏజెన్సీల నియామకం ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ముందుగా దిడుగు-1 రీచ్‌లో ప్రయోగాత్మకంగా నామినేషన్ విధానంలో ఏజెన్సీని నియమించాలని, ఈ విధానం ఫలితాన్ని బట్టి మిగిలిన రీచ్‌లలో ఏజెన్సీల నియామకంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. జిల్లాలోని 5 ఇసుక రీచ్‌లలో అక్టోబరు వరకు తవ్వకాలకు పర్యావరణ శాఖ నుంచి అనుమతి లభించిందని, 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకానికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అంబడిపూడి - 1, 2, 3 రీచ్‌లు, కోనూరు -1 రీచ్‌లలో అక్టోబరు 22 వరకూ దిడుగు -1 రీచ్‌లో డిసెంబరు 30 వరకూ ఇసుక తవ్వకాలకు అనుమతి ఉన్నట్లు తెలిపారు. రీచ్‌ల పర్యవేక్షణకు ఇన్‌ఛార్జులను నియమించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా మైన్స్-జియాలజీ అధికారి నాగిని, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

### పిజిఆర్ఎస్ కు 410 వినతులు

ప్రజా సమస్యలను సొంత సమస్యగా భావించి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, 48 గంటల్లోగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నరసరావుపేట నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం స్థానిక టౌన్‌హాల్‌లో నిర్వహించగా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, డిఆర్ఒ మురళి, ఆర్‌డిఒ మధులత తదితరులు ఫిర్యాదులు స్వీకరించారు.

### వడదెబ్బ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ భువనచంద్ర టౌన్ హాలులో కలెక్టర్ ఆవిష్కరించారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావొద్దని చెప్పారు. తరచు నీరు తాగాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను దగ్గర పెట్టుకోవాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ట్రాన్సిషన్ విద్యా విధానం ద్వారా మెరుగైన ఫలితాలు

ట్రాన్సిషన్ విద్యా విధానం విద్యార్థులు ఉపాధి అవకాశాలు అందుకోవడంలో విజయవంతమైన మార్గం నిర్మించడంలో సహాయపడుతుందని కలెక్టర్ చెప్పారు. నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని మున్సిపల్ బాలుర పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రాన్సిషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి విద్యార్థులతోపాటు కూర్చుని పాఠాలు విన్నారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో డిఇఒ ఎల్.చంద్రకళ, ఆర్‌డిఒ మధులత, తహశీల్దార్ కె.వేణుగోపాలరావు,హెచ్‌ఎం రవికాంత్ పాల్గొన్నారు.

# మహాత్ముని ఎదుట మోకరిల్లి

### 33వ రోజుకు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిరసన

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

ఆప్కాస్‌లో ఉన్న తమను బదిలీ కార్మికులమంటూ మున్సిపల్ అధికారులు తదమపై వేధింపులకు పాల్పడడం తగదని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం 33వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మోకరిల్లి నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సాల్మన్ మాట్లాడుతూ నెలకుపైగా ఆందోళన చేస్తున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఆప్కాస్‌లో ఉన్న మిగిలిన కార్మికులతోపాటు రూ.21 వేల జీతం ఇవ్వాలన్నారు.

## చెన్నుపాటి ఇండో అమెరికన్ ఫార్మసీలో ప్రాంగణ ఎంపికలు

**ప్రజాశక్తి - పల్నాడు జిల్లా**

నరసరావుపేట మండలం జొన్నగడ్డలోని చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కాలేజీలో భారతీయ ఫార్మాస్యూటికల్ రంగంలో దిగ్గజ కంపెనీ దివిస్ లేబోరేటరీస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 40 మంది ఉద్యోగాలు సాధించారని కాలేజీ సెక్రటరీ చెన్నుపాటి సత్యనారాయణ సోమవారం తెలిపారు. ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులతో పాటు నరసరావుపేట పరిసర ప్రాంతాల కళాశాల విద్యార్థులు మొత్తం 100 మందికి పైగా హాజరవగా కంపెనీ హెచ్.ఆర్ ప్రతినిధులు మురళీకృష్ణ, జయకృష్ణ వివిధ దశల్లో పరీక్షించి ఉద్యోగాలకు ఎంపిక చేశారని చెప్పారు. తమ కళాశాలలో విద్యార్థులకు అనుభవం కలిగిన అధ్యాపకులచే అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ

విద్యను బోధిస్తున్న నేపథ్యంలో బహుళజాతి ఫార్మసీ కంపెనీల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని, తాజాగా దివీస్‌లో ఉద్యోగాలు సాధించిన వారు శిక్షణా కాలంలో వార్షిక వేతనం రూ.2.20 లక్షల నుండి రూ 2.70 లక్షల వరకు పొందుతారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కె.రమేష్‌బాబు అధ్యాపకులు అభినందించారు.

## యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శిగా వెంకటేశ్వరరెడ్డి

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శిగా ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు మార్కెటింగ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో కార్యదర్శిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి సత్తెనపల్లి మార్కెట్ కమిటీ ఉన్నదశ్రేణి కార్యదర్శిగా నియమితులయ్యారు.

## ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెంలోని ఏపి మోడల్ స్కూల్‌లో సోమవారం 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో జరిగింది. పరీక్షకు నరసరావుపేట, నకరికల్లు, రొంపిచర్ల, ఈపూరు మండలాల నుండి మొత్తం 221 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 209 మంది హాజరయ్యారు. పరీక్షను ఎంఇఒ డి.బ్రహ్మేశ్వరరావు పరిశీలించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ప్రభుదాస్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ కె.ఆంజనేయులు పర్యవేక్షించారు.

**ప్రజాశక్తి - క్రోసూరు**

స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన పరీక్షకు 217 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 191 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ సుజన్ తెలిపారు. రోస్టర్, మెరిట్ ప్రాతిపదికన 100 మందిని ఎంపిక చేసి, సీట్లను కేటాయిస్తామని, ఒకసారి సీటు సాధిస్తే ఇంటర్ వరకు ఉచితంగా ఆంగ్ల మాధ్యమంలో అభ్యసించొచ్చని చెప్పారు.

**ప్రజాశక్తి-ఈపూరు**

స్థానిక మోడల్ స్కూల్‌లో పరీక్షల కోసం 95 మంది దరఖాస్తు చేసుకోగా 94 మంది పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ ఇనగంటి సునీల్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు డిపార్ట్మెంట్ అధికారిగా బొగ్గరం జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ వీరప్పయ్య, చీఫ్ ఎగ్జామినర్‌గా ఇనగంటి సునీల్ పర్యవేక్షించారు. ఫలితాలు మే రెండో వారంలో వెల్లడైతాయని సునీల్ పేర్కొన్నారు.

ఈపూరు పరీక్ష కేంద్రంలో..

# వాన్స్‌గో బ్యాక్! భారతదేశం అమ్మకానికి లేదు

**అమెరికా ఉపాధ్యక్షుడు పర్యటనకు వ్యతిరేకంగా రైతు సంఘం నిరసన**

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా ఆదేశాలకు తలొగ్గి అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు జరుగుతుండగానే అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారతదేశానికి రావడం ఆల్ ఇండియా కిసాన్ సభ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో వాన్స్ గో బ్యాక్ నినాదంతో నిరసన కార్యక్రమం జరిగింది. రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జొన్న శివశంకరరావు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా దాసోహం అయిందని ఆయన విమర్శించారు. భారతదేశ ఎగుమతులలో సుమారు 18% అమెరికాకు చేస్తుందన్నారు. ఈ ఎగుమతుల కారణంగా అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో వ్యవసాయంతో పాటు సాధారణ ఔషధాలు, ఆటో విడిభాగాలు ఆయా రంగాలలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికుల ఎంఎస్ఎంఈల ప్రయోజనాలకు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. దేశంలో వాన్స్ పర్యటన బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చడానికేనని ఆయన అన్నారు. ఇప్పటికే కార్ల కంపెనీలు లపై సుంకాలు తగ్గించి వేయడం దేశవ్యాప్తంగా కార్లు వ్యాపార వ్యవస్థను కుదేలయ్యే విధంగా చేశారని అన్నారు. అమెరికా నుండి దిగుమతి అయ్యే పాల ఉత్పత్తులపై, గోధుమ, బార్లీ, వాల్నట్స్, బాదంపప్పు తదితర వ్యవసాయ ఉత్పత్తులపై వేసే సుంకాలు తగ్గించాలని ఏఐకేఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. భారతదేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారాధత్వం చేసే నరేంద్ర మోడీ విధానాలను దేశవ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలతో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే ఈ ఒప్పందాలను ఏఐకేఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. బహుళ జాతి కంపెనీల నుండి దేశాన్ని రక్షించుకోవాలని ఏఐకేఎస్ డిమాండ్ చేస్తుంద న్నారు. వాన్స్ గో బ్యాక్ నినాదంతో గ్రామ గ్రామాన రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న తరుణంలో, వాణిజ్య ఒప్పందాలు చేసుకునేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు తన కుటుంబంతో భారత దేశంలో పర్యటన చేయడం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, రైతు సంఘం రాజధాని నాయకులు టి బక్కిరెడ్డి, దాసరి సురేష్, నాగ పోగు విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాతూరు రోడ్డు వద్ద, ఉండవల్లిలోని సుందరయ్య చౌక్ వద్ద వాన్స్ గో బ్యాక్ అంటూ నినదిస్తున్న రైతు సంఘం నాయకులు

**ప్రజాశక్తి- తాడేపల్లి**

అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వ్యాన్స్ గో బ్యాక్ అంటూ రాజధాని ముఖ ద్వారమైన ఉండవల్లిలోని సుందరయ్య చౌక్ లో సోమవారం ఏపీ రైతు సంఘం నాయకులు తమ నిరసన వ్యక్తం చేశారు. భారతదేశంలో వాన్స్ పర్యటనను నిరసిస్తూ దేశం నమ్మకానికి లేదని ప్లే కార్డులు ప్రదర్శించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివ శంకర్రావు మాట్లాడారు. భారత ప్రధానమంత్రి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తల ఒగ్గి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు భారతదేశంలో దిగుమతి సుంకాలను తగ్గించా లనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని విమర్శించారు. వాణిజ్య ఒప్పంద చర్చలలో వ్యవసాయ మార్కెట్ను భారతదేశం నుండి తరలిరావాలని అమెరికా వాణిజ్య కార్యదర్శి ఓ వార్డ్ లూట్ నిక్ స్పష్టం చేశారనిచెప్పారు. దీనివలన పాడి రైతులకు మరణ శాసనం కానుందిని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాజధాని రై సంఘం డివిజన్ అధ్యక్షులు కొర్రపోలు ఈశ్వర రెడ్డి, భక్తి రెడ్డి,రైతు సంఘ నాయకులు బి వెంకటరెడ్డి, డి సాంబశివరావు, ఈ రామారావు,పి గాంధీ, పి ఎస్ ఎం నాయకులు ఆర్ వి రాఘవయ్య,బి పద్మనాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు తెలియజేస్తున్న జిల్లా బార్ అధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కళ్యాణచక్రవర్తి బాధ్యతలు స్వీకరణ

**ప్రజాశక్తి - గుంటూరు లీగల్**

జిల్లా ప్రధాన న్యాయ మూర్తిగా నియమి తులైన బి.సాయి కళ్యాణ చక్రవర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన చాంబర్‌లో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు యంగలశెట్టి శివ సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు డాక్టర్ చింతా రామకోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోదుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గూడురి అశోక్ కుమార్, గ్రంధాలయ కార్యదర్శి బి.శ్రీనివాసరావు, జూనియర్ కార్యవర్గ సభ్యులు పి.శివరంగ నాయకులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా న్యాయశాఖ ఉద్యోగ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తూబాటి శ్రీను, పి.శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు లక్ష్మనాయక్, సెక్రటరీ నవీన్, స్టేట్ జనరల్ సెక్రటరీ పి.రామ్‌గోపాల్ కలిసి శుభాకంక్షలు తెలిపారు. ఏపీ జ్యుడీషియల్ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామరాజు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

## సిపిఎం నేతకు నివాళులు

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్**

సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం నేత ఈదా ఎర్ర సాంబిరెడ్డి 13వ వర్ధంతి సభ కాజ గ్రామంలో సోమవారం జరిగింది. ఆయన ఇంటి వద్ద జరిగిన సభలో సాంబిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సాంబిరెడ్డి స్ఫూర్తితో రైతుల సంక్షేమం కోసం ఐక్యంగా నిలవాలన్నారు. 13వ వర్ధంతి సభకు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో భార్య లక్ష్మీకాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. నివాళులర్పించిన వారిలో సింహాద్రి ఉమామహేశ్వర రెడ్డి, సింహాద్రి రామచంద్రా రెడ్డి, అప్పికట్ల ప్రకాష్ రావు, చెన్నం కుమారస్వామి, గాదె రామారావు, నరసింహారావు, వెంకటేశ్వరరెడ్డి, మాధవరెడ్డి, కోటేశ్వరి, నిర్మల ఉన్నారు.

## పాఠశాలకి గల్లా జ్ఞాన శేఖర్ రూ.20వేలు వితరణ

**ప్రజాశక్తి - చేబ్రోలు :** వేజెండ్ల ప్రాథమిక పాఠశాల (ప్రైమరీ) ఉపయోగార్థం 20 వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టం స్పీకర్లను బహుకరించిన ఎం ఎస్ జ్ఞాని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ , హైదరాబాదుకు డైరెక్టర్ గల్లా జ్ఞాన శేఖర్ .సందర్భంగా జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ తన బాల్య మిత్రుడు ఎం శ్రీనివాసమూర్తి, ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పాఠశాల ఉపయోగార్థం సౌండ్ సిస్టం బహూకరించటం సంతృప్తినిచ్చిందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థు లకు అవసరమైన స్పోర్ట్స్ మెటీరియల్ అందజేస్తానని, పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రేరణ శిక్షణ సమితి అందిస్తున్న ఇంగ్లీషు కమ్యూనికేషన్ స్కిల్స్ (స్పోకెన్ ఇంగ్లీష్) తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసమూర్తి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భువనేశ్వరి సాంబశివరావు, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, సతీష్, యంగ్ జనరేషన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు చేసే వారికి పనిముట్లు అందజేయాలి

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు**

**ప్రజాశక్తి - తెనాలి రూరల్**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసే వారికి పనిముట్లు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు .సోమవారం తెనాలి రూరల్ మండలం అంగలకుదురు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి ఉపాధి పనులను పరిశీలించి ఉపాధి పని చేస్తున్న వారిని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు అనేక సమస్యలను నాయకులు దఅష్టికి తీసుకువచ్చారు. గత మూడు సంవత్సరాలుగా మేము ఉపాధి హామీ పనులకు వస్తున్నామని ఇంతవరకు మాకు పనిముట్లు అందజేయలేదని తెలిపారు. అలాగే మెడికల్ కిట్టు ,పలుగు ,పార కు డబ్బులు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ పనిచేసే కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు, మలకా శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని దానిలో భాగమే నిధులు తగ్గించేసిందని తెలిపారు. రాష్ట్రంలోను, జిల్లాలోను ఉపాధి హామీ పని చేసిన వారికి డబ్బులు వెంటనే చెల్లించడం లేదని కారణం అడిగితే బ్యాంకులో డబ్బులు పడటం లేదని అధికారులు చెబుతున్నారని ఇది సరైనది కాదని వెంటనే బకాయి డబ్బు లు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిచేసేవారికి పనిముట్లు అందజేయాలని గతంలో వలె పలుగు, పారకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

# ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ.. ఘరానా మోసం

**ప్రజాశక్తి- తాడేపల్లి**

మీకు ప్రభుత్వ ఉద్యోగం కావాలా... రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన కనకదుర్గ ఆలయంలో ఉద్యోగం కావాలా.... లేదు సివిల్ సప్లయి శాఖలో మీ ఇష్టం వచ్చిన ఉద్యోగం చేసుకోవాలని కోరిక మీకు ఉందా.. అయితే మా దగ్గరకు రండి మీరు కోరుకున్న ఉద్యోగం.. ఆశించినంత జీతం.. ఇప్పుడే మీ సొంతం చేసుకోండి అంటూ ఆకర్షణీయమైన ప్రచారంతో నిరుద్యోగులను వలలో వేసుకొని మోసం చేస్తున్న ముఠా గుట్టును తాడేపల్లి పోలీసులు రట్టు చేశారు. స్వయాన ముఖ్యమంత్రి నివాసముంటున్న ఉండవల్లిలో ఎవరికి అనుమానం రాకుండా కొంతకాలంగా నిరుద్యోగు లను మోసం చేసే ఈ దందా ఉండవల్లిలో సాగుతుండటం పట్ల స్థానికులు ఆశ్చర్యానికి లోనయ్యారు. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమ వెనుక జనసేన పార్టీకి చెందిన ఓ మంత్రి, ఎంపీ ఉన్నారంటూ తమకున్న పరిచయాలు ద్వారా నిరుద్యోగు లకు ఉద్యోగాలు ఇప్పిస్తామని వలవేసి డబ్బులు వసూళ్ల పర్వానికి తెర లేపారని నిరుద్యోగులు వాపోయారు. ఉండవల్లి సెంటర్ లోని ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న ఈ తతంగం తాడేపల్లి పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## వివిఐటలో "ప్రొఫెషనల్ డవలప్మెంట్ ప్రోగ్రామ్"

**ప్రజాశక్తి - పెదకాకాని**

జాతీయ సాంకేతిక అధ్యాపకుల శిక్షణ మరియు పరిశోధన సంస్థ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ చెన్నై) ఆచార్యులు డా జీ. జనార్ధనన్, డా వి. షణ్ముగ నీధి. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ అధ్యాపకులకు పాఠ్యాంశ రూపకల్పన మరియు అభివృద్ధిపై మూడురోజుల శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ విద్యావిధానం 2020 యొక్క దృష్టి సూత్రాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి సూచనలను అనుసరించి కోర్సులను నిర్ణయించుటలో క్రమ బద్దమైన పద్ధతులపై అవగాహన పెంపొందించారు. ఈ సదస్సులో డాక్టర్ జి. జనార్ధనస్ మాట్లడుతూ ప్రస్తుతం వివిఐటి విశ్వవిదాయల యంతో కలసి పనిచేసేందుకు రూపొందించిన ఒప్పందం ప్రకారం ఎన్.ఐ.టి.టి.ఆర్. చెన్నై, గుణాత్మక అభివృద్ధి దిశగా ఒక వర్ధమాన విశ్వవిద్యాయలంగా తీర్చిదిద్దేందుకు. దానికి ఫలితంపై ఆధారపడే విద్యను అందించేందుకు, పలు అధ్యయనాలపై అధారపడుతూ వాటిని సంపూర్ణంగా సమన్వయ పరుస్తూ, విశ్వవ్యాప్త భోధనా పరమైన ప్రమాణాలను నెలకొల్పుతామని వివరించారు. చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ విశ్వవిద్యాలయంలో రూపొందించబడు ప్రతి కోర్పునకు ల్యాబరేటరీని అనుసంధానించవలసినదిగా సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, జాయింట్ సెక్రటరీ మామిళ్లపల్లి శ్రీకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ రావెల నవీన్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలి

### మెమో 1214 వెంటనే రద్దు చేయాలి ... 24న చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి:

భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, సంక్షేమ పథకాలను నిలిపివేస్తూ గత ప్రభుత్వం జారీ చేసిన 1214 మెమోను వెంటనే రద్దు చేయాలని, భవనఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో భవనిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక గార్లపాడు బస్టాండ్ సెంటర్లోని భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం భవనిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి వస్తే భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరిస్తామని, గత ప్రభుత్వం జారీ చేసిన మెమో 1214 వెంటనే రద్దు చేస్తామని కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇవ్వడమే కాక తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ హామీలు ఇచ్చారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న నేటికీ కార్మికుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు గత ఐదు సంవత్సరాల కాలంలో భవన నిర్మాణ కార్మికులకు క్లైముల్లై నిధులు విడుదల కాకుండా పెండింగ్లో ఉన్న రూ. కోటి 68 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్, చదలవాడ అరవింద్ బాబు, జీవి ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావును కలసి వినతి పత్రం ఇచ్చినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు మస్తాన్రావు, హుస్సేన్ బాబు, కష్ణ, హిమామ్ వలి,సాంబయ్య,కోట ఆంజనేయులు పాల్గొన్నారు.

సత్తెన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

## వడ్డెరలను ఎస్టీల్లో చేర్చాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ళ మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తెనపల్లి పట్టణంలో వడ్డెర సత్తెన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలైన సందర్భంగా వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సత్తెన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొండ క్వారీలు వడ్డెర్ల హక్కు అనీ బినామీ పేర్ల మీద సంపదని కొన్ని రాజకీయ పార్టీలు కొల్లగొడుతున్నాయని అన్నారు. కొండకోరీలలో 30శాతం లీజులు లేకుండా కేటాయించాలనీ, కాంట్రాక్ట్ పనులలో ఈఎండి లేకుండా 30శాతం కేటాయించాలనీ, ప్రమాదంతో పనిచేసే కులంగా వడ్డెర కులం కాబట్టి ప్రమాద బీమా రూ.20 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు వేముల వరప్రసాదరావు, తన్నీరు శ్రీనివాసరావు, పల్లపు అంకమ్మరావు, బొబ్బిలి, కొమెర శివశంకర్ బత్తుల సాంబశివరావు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో సురేష్ తదితరులు

## ఐఎన్‌టిఎస్‌వో ఒలంపియాడ్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

ఎన్‌టిఎస్‌వో ఒలంపియాడ్ పరీక్షా ఫలితాల్లో మాచర్ల శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ అయ్యపరెడ్డి హరణి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రతిభ కనపరిచిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్ అభినందనలు తెలిపి బహుమ తులు అందించారు. జబర్దస్తు కమెడియన్ బాబు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందించారు. పరీక్షా ఫలితాల్లో ఫస్టు, సెకండ్, థర్డు, ఫోర్తు ఇద్దరు, ఐదవ స్థానంలో ముగ్గురు విద్యార్థులు నిలిచారని హరణి చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి వలన మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. కార్యక్రమంలో చైతన్య స్కూల్ ఏజీఎం అంజయ్య, ఆర్ఐ సురేంద్ర, కోర్డినేటర్ జె. రంగారావు, కె. శ్రీనివాసరావు, డీన్ అనీల్, సి ఇంచార్జి శివ విద్యార్థులను అభినందించారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చాలని మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సోమవారం పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆరవ తరగతిలో చేరాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు గురించి వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ధనలక్ష్మి, ఎండిఓ సోమయాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేలకూలిన రెండు శతాబ్దాల వృక్షం

ప్రజాశక్తి - యడ్లపాడు

రెండు శతాబ్దాల నాటి మహావక్షం ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో సమీపంలో జన సంచారం లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. యడ్లపాడు గ్రామంలోని మహేంద్ర సంగం మేదరబజారులో కూడలిలో భారీ వేపచెట్టు ఉంది. స్థానికులు ఈ వృక్షం చుట్టూ దిమ్మెకట్టించి మహాలక్ష్మి అమ్మవారిగా కొలుస్తు న్నారు. మేదర వృత్తిదారులు అక్కడ కూర్చుని పనులు చేసుకునేవారు. ఈదుర గాలులు వీచినా, భారీ వర్షాల సమయంలోనూ ఈ చెట్టు కొమ్మలు సైతం విరగలేదు. ఆదివారం ఉదయం గాలులుకాని, వర్షాలు గాని లేకుండానే దానంతట అదే ఒక్కసారిగా మొదలు వద్ద విరిగి రోడ్డుకు అడ్డంగా సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాల తీగలపై

నేలకూలిన వృక్షం

ఒక్కసారిగా పడటంతో తెగిపోయాయి. స్థానికులు గమనించి విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. రోడ్డుపై అడ్డంగా పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. చెట్టు విరిగి పడే సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## పట్టణంలో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలోని రోడ్డు మార్జిన్, పుట్ పాత్, డ్రైనేజీలపై అక్రమణలను అధికారులు సోమవారం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. పల్నాడు రోడ్డులోని గవర్నమెంట్ హాస్పటల్ సమీపంలో రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు తెలిపారు. స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని తాము పలు

ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

మార్లు ప్రచారం నిర్వహించినా స్పందించకపోవడంతో ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లకై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

2025 -26 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం, విద్యాశాఖ ఆదేశాల ప్రకారం ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు అడ్మిషన్లు ప్రక్రియ చేపట్టనున్నట్లు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సుధా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా టిడ్కో గృహాలు, పీఎంఏవై, ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో ఉన్న ఐదేళ్లు నిండిన బాలబాలికలను గుర్తించడం వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అడ్మిషన్ మొదలుకొని ఐదో తరగతి పూర్తయినంత వరకు ఎటువంటి ఫీజు వసూలు చేయబడదని, ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యాబోధన సుశిక్షితులైన ఉపాధ్యాయులచే ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, పాఠ శాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నామని తెలిపారు.

## ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తన భర్త షేక్ ఇబ్రహీం గత ప్రభుత్వ హయాంలో హత్యకు గురికావడంతో తాను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆదుకోవాలని కోరుతూ మృతుడు ఇబ్రహీం భార్య షేక్. బషీరున్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును వేడుకున్నారు. నరసరావుపేట పట్టణం శ్రీరాంపురం జామియా మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో అక్రమాలు చోటు చేసు కున్న నేపథ్యంలో తన భర్త ఇబ్రహీంను అత్యంత కిరాతకంగా నడిరోడ్డుపై వేట కొడవళ్ళతో హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కుటుంబ పోషణ భారంగా మారిందని ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. స్పందించిన కలెక్టర్,ఎమ్మెల్యే న్యాయంచేస్తామని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ డాక్టర్ యస్.శాంతి బాయి

ప్రజాశక్తి - మాచర్ల :

పర్యవరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ డా.యస్.శాంతి బాయి అన్నారు. వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే వర్షాకాలానికి పద్మశ్రీ వనజీవి రామయ్య కు ఘన నివాళిగా మిలియన్ గింజలను సేకరించి, వాటిని మట్టి బాల్స్ లో పెట్టి, రోడ్ల పక్కన, ఆఫీసుల్లోనూ, ఇళ్లల్లోనూ పంపిణీ చేయాలని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ డాక్టర్ ఎస్ శాంతి భాయి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ,గ్రామ ప్రజలు, ఎన్జీవోలను సమన్వయ పరిచారు. ఎక్కువ విత్తనాలు సేకరించిన వారికి బహుమతులు అందిస్తామని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబే

విత్తనాలు సేకరించిన విద్యార్థులతో డాక్టర్ శాంతిబాయి

లు శాంతి బాయి అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా అన్ని విధాలుగా ఉపయోగపడే మొక్కలు భూమికి నిజమైన నేస్తాలని, వాటి పెంపకం ద్వారా అత్యధిక ఉష్ణోగ్రతల నుండి భూమిని, భవిష్యత్‌తరాలను సంరక్షించు కోవచ్చునన్నారు. విద్యార్థుల ద్వారా గింజలను సేకరిస్తున్నట్లు తెలిపారు. వీటిని శాంతాబాయికి అందజేశారు.

## పట్టుదలే పెట్టుబడిగా అధ్యయనం కొనసాగించాలి

ప్రజాశక్తి - వినుకొండ

డీఎస్సీలో విజయం సాధించాలంటే సడలని పట్టుదలే పెట్టుబడిగా ప్రిపరేషన్ కొనసాగించాలని కష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్. యోగి అన్నారు. సఫల కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ పై ఉచిత అవగాహన సదస్సు స్థానిక కొత్తపేటలోని కష్ణవేణి డిగ్రీ కళాశాలలో జరిగింది. ఈ సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అభ్యర్థులు నిరంతరం శ్రమిస్తూ తమ కలని సాకారం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పి సీతారాం బాబు అధ్యాపకులు జి గోవిందు కె ప్రసాద్ బాబు, ఎం కోటేశ్వరరావు, ఏ కె.వి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ర్యాలీ

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలోని రైతులతోర్యాలీ సోమవారం నిర్వహించారు ఈ ర్యాలీలో ప్రకృతి వ్యవసాయ నినాదాలుచేశారు.అనంతరం గ్రామసభ నిర్వ హించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేస్తూ అంతర పంటలు వేయడం ద్వారా రైతన్నలకు ఆదాయం తో పాటు భూమికి రక్షణ పొంది కావలసిన సూక్ష్మ పోషకాలు వద్ధి చెంది భూమి ఆరోగ్యంగా ఉంటుందని డిఎంఎంటి మల్లేశ్వరి అన్నారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ విభాగంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా యూనిట్ ఇన్చార్జి సాగి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్‌ప్లాన్లో భాగంగా 2025-26వ సంవత్సరంలో ప్రతి ఒక్క రైతు భూమి విస్తీర్ణం పంటలు పాడి పశువులు వివరాలను సిబ్బందికి తెలియ జేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. పిఎండిఎస్ గురించి తెలియ చెప్పారు కార్యక్రమంలో విఏఏ సుబ్బారావు, ఐసిఆర్‌పిలు రైతులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ విలేజ్ అధికారి సతీమణి ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు

షాకీర (ఫైల్)

మండలంలోని జాలాది రెవిన్యూ పరిధిలో విధులు నిర్వ హిస్తున్న విలేజ్ రెవిన్యూ అధికారి బాషకు సతీవియోగం కలి గింది. చిలకలూరిపేట పట్టణంలోని జాకీర్ హుస్సేన్ వీధిలోనీ ఆయన నివాసంలో సోమవారం ఉదయం 6:30 గంటల సమ యంలో బాష భార్య షకీరా కాలకృత్యాలు తీర్చుకొని సోఫాలో కూర్చుని ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలారు. కుటుంబ సభ్యులు సిపిఆర్ చేసి ప్రయత్నించినా ఫలితం లేక పోయింది. అప్పటికే షాకీర (47)మృతి చెందారు. 28 సంవత్సరాల కిందట వివాహమైన బాషా, షాకిరా దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. షకీరా అంతక్రియ లను పట్టణం లోనే సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన కుటుంబంతో పాటు సహ ఉద్యోగులలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. విషయం తెలుసు కున్న చిలకలూరిపేట తహశీల్దార్ షేక్ హుస్సేన్, ఎడ్ల పాడు తహసిల్దార్ జెట్టి విజయశ్రీ, నాదెండ్ల తహశీల్దార్ వెంకట రమణ, మూడు మండలాల రెవిన్యూ అధికారులు సిబ్బంది బాషా భార్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**ప్రజాశక్తి- తాడేపల్లి**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు చర్చి భుజంగరావు పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు సుందరయ్య నగర్, మహానాడు ఏరియా సమావేశం బి.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భుజంగరావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కాల రాస్తుందని విమర్శించారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మహానాడు బత్తుల రాజు భవన్ లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సాయి, శివ, వెంకటేశ్వర్లు, రవీంద్ర, శీను, శివాజీ, బాజీ, వినోద్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

వినతి పత్రాన్ని స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

## విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

**ప్రజాశక్తి - తాడేపల్లి**

ఇంటర్నెట్ షిప్ చేసిన తాడేపల్లి కె.వి.రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జారీ చేసిన సర్టిఫికెట్లను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాత రెడ్డి అందజేశారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థు లు11 మంది 2024-2025 విద్యా సంవత్సరం దసరా సెలవుల్లో ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో ఆటోమోటివ్ ట్రేడ్ నందు ఇంటర్నషిప్ పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులు ఆటోమొబైల్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు గురించి దగ్గరుండి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

**ప్రజాశక్తి- తాడేపల్లి**

వేసవిని దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణ కార్మికులు, మహానాడు బత్తుల రాజు భవన్ వద్ద సోమవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నిర్మాణ కార్మికులు ఈ కార్యక్రమం చేపట్టటం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బి చంద్రశేఖర్, ఫణీంద్ర, సాయి, శివ, రవీంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఊబకాయం వల్ల అనర్థాలు

**ప్రజాశక్తి - తాడేపల్లి**

ఊబకాయం వల్ల మహిళలకు అనేక రకాలు అనర్థాలు వాటిల్లతాయని అంగన్‌వాడీ పెనుమాక సెక్టర్ సూపర్‌వైజర్ ఈ శిరోమణి తెలిపారు. ఊబకాయం తగ్గించుకోవడంతో పాటు ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు ఉండే విధంగా చూసుకోవాలని తల్లులకు వివరించారు. పెనుమాక సెక్టర్, అంగన్వాడి, కృష్ణనగర్ 5కేంద్రంలో సోమవారం పోషణ్ ఫక్ వార్డ్ కార్యక్రమం జరిగింది. మునగాకులో ఎన్నో పోషకాలు ఉన్నాయని వివరించారు. తల్లులకు మంచి ఆహారం మునగాకు చపాతీలు ఎలా తయారు చేయవచ్చు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు జి సుజాత, బి ప్రమీల, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి - కొల్లిపర**

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంను ఖాతాదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని భారతీయ స్టేట్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ అన్నపురెడ్డి రమేష్ పేర్కొన్నారు. తిరుపతమ్మ అనేక మహిళ క్యాన్సర్ వ్యాధితో మృతిచెందిందని, ఆమెకు భారతీయ స్టేట్ బ్యాంక్‌లో సేవింగ్స్ ఖాతాతో పాటు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కలిగి ఉండుటవలన తిరుపతమ్మ మరణాంతరం తన కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు అందించినట్లు తెలిపారు. భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క పథకాల ప్రయోజనాలు తెలుసుకోవాలంటే బ్యాంకు నందు కానీ ఖాతాదారుల సేవా కేంద్రంలోని ఉంది కానీ తెలుసుకో వాల్సిందిగా బ్రాంచ్ మేనేజర్ అన్నపురెడ్డి రమేష్ తెలిపారు.

## మెరిట్ విద్యార్థులుకు బహుమతుల పంపిణీ

**ప్రజాశక్తి - మంగళగిరి**

కాంపిటీషన్ పరీక్షల్లో మెరిట్ సాధించిన శ్రీచైతన్య విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య సోమవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అబద్ధయ్య మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదల ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ నిర్వాహకులు, ప్రిన్సిపల్, టీచర్స్, విద్యార్థులు, పాఠశాల స్టాప్ పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలపైన కెఎల్‌యులో అవగాహన సదస్సు

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని కామర్స్ విభాగం అద్వర్యంలో అంకుర సంస్థలు, నూతన ఆవిష్కరణల ఏర్పాటు చేయడంలో కావలసిన నైపుణ్యాలను ఎలా మెరుగుపరచుకోవాలనే అంశంపైన అవగాహన సదస్సును సోమవారం ఘనంగా నిర్వహించారు. సదస్సుకు ఎంహెచ్ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఎసిఐసి సిఇఒ రమణ్ కాంత్‌లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థులు అంకుర సంస్థలను, నూతన ఆవిష్కరణలను ఏర్పాటు చేయడంలో నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి ఉపయోగపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎసిఐసి సిఇఒ రమణ్ కాంత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎంహెచ్ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఎసిఐసి సిఇఒ రమణ్ కాంత్, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ శాంతకుమారి, ఉప విభాగాధిపతి డాక్టర్ షాహిద్ షాకర్ అహ్మద్, ఆచార్యులు వెంకటేశ్వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సు ను ప్రారంభిస్తున్న ఎసిఐసి సిఇఓ డాక్టర్ రమణ్ కాంత్

## బీసీల ఆత్మగౌరవంతో ఆటలాడ వద్దు :కేసన

**ప్రజాశక్తి - మంగళగిరి**

ఓబిసిల సాధికారితకు దోహదపడే సమగ్ర కుల గణన నిర్వహించేందుకు, అధికారంలో లేనప్పుడు ఒకరీతిన, అధికారం అందిపుచ్చుకున్నాక మరో రీతిన, ద్వంద్వ ప్రమాణాలు పాటించడం రాజకీయ పార్టీలకు తగదని, మాటిమాటికి మాట తప్పే పార్టీలు-ప్రభుత్వాలు బీసీల ఆత్మ గౌరవంతో ఆటలాడటం సరికాదని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘం కర్నూలు జిల్లా నూతన అధ్యక్షులుగా సోమవారం నియమితులైన ఈ.పి.ధర్మేంద్ర గౌడ్ పదవీ ప్రమాణ స్వీకారం స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా కేసన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీజేపీ అగ్ర నేతలు జనగణనతో పాటే సమగ్ర కులగణన జరుపుతావ ంటూ హామీ ఇచ్చి, ఇప్పుడు మేనమేషాలు లెక్కిస్తూ మౌనం వహిస్తున్నారన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటు ద్వారా ఒక నిర్ణయానికి రాకుండా, మేనమేషాలు లెక్కించడం దురదఅష్టకరమన్నారు. అందుకే ఈనెల 27వ తేదీన విజయవాడలోని ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నుండి, తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తూ,కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాలను కుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాం బాబాజీ,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్,యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంత రావు, జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, ఉద్యోగ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి ఉమామహేశ్వరరావు,ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని నిరసన

**ప్రజాశక్తి- తాడేపల్లి**

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వైసీపీ విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని రాష్ట్రం నలుముల నుంచి వచ్చిన విద్యార్థులు తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం ముందు సోమవారం బైఠాయించారు. కార్యాలయం లోపటికి వెళ్ళటానికి ప్రయత్నించడంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆందోళనకా రులకు పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**పోలీసుల తీరుపై విద్యార్థి సంఘం ఆగ్రహం**

తమ గోడు చెప్పుకునేందుకు వస్తే తమపై ఇంతలా పోలీసులు ప్రతాపం చూపిస్తారా అంటు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల అరుపులు, పోలీసుల చర్యలతో నా ప్రాంతమంతా దద్దరిల్లింది. పరిస్థితి చేయి దాటిపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. ఐదుగురు బృందాన్ని వినతి పత్రం ఇచ్చేందుకు అనుమతించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులతో పాటు మంగళగిరి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఉండవల్లి ప్రీమియర్ నాకౌట్ లీగ్ పోటీలు ప్రారంభం

**ప్రజాశక్తి- తాడేపల్లి :** ఉండవల్లిలో దేవుడి మాన్యంలో సోమవారం ఉదయం ఉండవల్లి ప్రీమి యర్ నాకౌట్ లీగ్‌ను జనసేన నియోజకవర్గ నాయకులు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 44 టీమ్స్, 20 మ్యాచ్‌లు 9 రోజుల పాటు పోటీలు జరగనున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో లీగ్ నిర్వాహకు లు జయరాం, నవీన్, నాగార్జున, దినేష్ రెడ్డి, గని షేక్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా సబ్ కలెక్టర్‌కి వినతి

**ప్రజాశక్తి - తెనాలి**

వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సబ్ కలెక్టర్ అంజన సింహకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ముస్లిం సంఘాల ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. వాస్తవానికి రెండు రోజుల క్రితం ముస్లిం సంఘాలు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించాయి. ఆరోజు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో సోమవారం వినతిపత్రం సమర్పించినట్లు వారు వెల్లడించారు. ముస్లిం సంఘాలకు మద్దతుగా తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, దళిత లీగల్ సెల్ కన్వీనర్ విద్యాసాగర్, బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఎండ్రపాటి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## 139వ రోజుకు చేరిన దీక్షలు

**ప్రజాశక్తి - తాడేపల్లి**

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయల కోసం చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 139 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కె.ఆదినా రాయణ, టి.నాగేశ్వరరావు, కె.హగ్గయ్య, ఎం.మరియమ్మ, కె.ఏసు పాదం కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. కార్యక్ర మంలో డి.రమణ, ఆశీర్వాదం, బి. సూర్యప్రకాశరావు, ఎం.గురవయ్య, డి.మాణిక్యరావు, సాంబశివరావు, ఎస్ దేవరాజు, ఎస్.కె సుభాని, వై యెహొూషువా, వి.లక్ష్మి, ఎం.శారద, దుర్గ భవాని, వై రమాదేవి, సువర్ణ కుమారి, ఎస్.కె ఇమాన్ బి, ఎం.శివకుమారి, ఈ సారమ్మ, కాశమ్మ, చరిత్ర శ్రీ ఆద్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాతూరులోస్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

ప్రాతూరులో పరిసర ప్రాంతాల్లో సోమవారం స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ముందుగా పారిశుద్ధ్య కార్మికులతో పాటు, టిడిపి, జనసేన నాయకులు పారిశుద్ధ్య పనులు చేసి, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ప్రాతూరు గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. గ్రామ నాయకులు, కార్మికులతో కలసి చెత్తను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్, జనసేన గ్రామ అధ్యక్షులు. సంకురు విజయకుమార్, పాటిబండ్ల రాము, డోకుపర్తి వసంతరావు, చొక్కా మధు, కొపూరు రామారావు, సంకురు నాని, చొక్కా ఫ్రాన్సిస్, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పరిష్కార వేదికకు 14 అర్జీలు

**ప్రజాశక్తి - తెనాలి**

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 14 అర్జీలు దాఖలయ్యాయి. అర్జీలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కరించనున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.

## రోజువారీ వేతనంపై కార్మికులు కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పారిశుధ్య పనులు చేయడానికి రోజువారీ వేతనంపై కార్మికులు అవసరమని, ఆసక్తి ఉన్న వారు గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాల్ సెంటర్‌లో నేరుగా గానీ, 0863 2345103కి ఫోన్ చేసి, తమ వివరాలు నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా నగరాన్ని స్వచ్ఛ గుంటూరుగా తీర్చి దిద్దుకోవాడానికి ప్రస్తుతం ఉన్న కార్మికులకు అదనంగా కార్మికులు అవసరమన్నారు. కనుక రోజువారీ వేతనంపై కేటాయించిన ప్రాంతాల్లో కేటాయించిన పారిశుధ్య పనులు చేయడానికి ఆసక్తి ఉన్నవారు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

## కన్నా పాఠశాలలో ఘనంగా కిడ్స్ ఫెస్టివల్

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ నాయకుల వేషధారణాలతో చిన్నారులు

స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యాసంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ సోమవారం పిల్లల పండుగ కిడ్స్ ఫెస్టివల్- 2025 ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సోదర భావంతో ఎదగాలని, జాతీయ స్ఫూర్తి కలిగి ఉండాలని, పెద్దలను, మహిళలను గౌరవించాలని, అవినీతి రహితంగా జీవించాలని, తదితర అంశాలపై విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకాలు, మౌన ప్రదర్శనలు, స్కిట్స్, లఘు నాటికలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాలుగా విద్యా బోధనతో సమానంగా విద్యార్థుల జీవన ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన నైపుణ్యాలను అంది స్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అకడమిక్ అడ్వైజర్ రాజేశ్వరిదేవి, ప్రిన్సిపల్ ఎం.శ్రీదేవి పాల్గొన్నారు.

## 24న చలమయ్య కాలేజీలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24న 'మెగా జాబ్‌మేళా' నిర్వహిం చనున్నట్లు కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ తెలిపారు. సోమవారం కళాశాలలో జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈజాబ్ మేళాలో బహుళజాతి సంస్థలు, ఐ.టీ, నాన్ ఐ.టీ., బ్యాంకింగ్ ఫైనాన్స్, ఫార్మసీకి సంబంధించిన ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు తెలిపారు. ఇంటర్ నుండి పీజీ వరకు అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయము 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఈ జాబ్‌మేళా ఉంటుందన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో మ్యాజిక్ బస్ ఇండియా ప్రతినిధులు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ వై.చంద్రశేఖర్, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ ఏ. శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో విజ్ఞాపనల స్వీకరణ

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ లో భాగంగా సోమవారం అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.వారి సమస్యలకు చట్ట పరిధిలో తగిన పరిష్కారం చూపిస్తామని అదనపు ఎస్. పి .రమణమూర్తి భరోసా ఇచ్చారు. ముఖ్యంగా మహిళలు, వద్ధుల ఫిర్యాదులపై దృష్టి సారించి ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. డిఎస్పీ శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు దారుల వద్దకు నేరుగా వెళ్లి వారి ఫిర్యాదులు స్వీకరించారు.

## స్థల ఆక్రమణ యత్నంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరం సమ్మర్‌పేటలోని తన స్థలాన్ని తలతోటి జాన్ అబ్రహాం అనే వ్యక్తి ఆక్రమించాలని చూస్తున్నాడని రాముడు అనే వ్యక్తి గుంటూరు ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. తాను మాచర్ల నుండి ఉపాధి కోసం గుంటూరుకు వచ్చి ఉంటున్నానని, తాను సమ్మర్‌పేటలో ఒ ఇంటిని 10 నెలల క్రితం కొనుగోలు చేశానని, దాన్ని మరమ్మతులు చేసుకుంటుండగా స్థానికుడైన జాన్ అబ్రహాం అడ్డుకుంటున్నారని తెలిపారు. జాన్ అబ్రహాం ఖాళీ స్థలా లను, ఎవరి అండాలేని సామాన్యుల స్థలాలను, ఇళ్లను ఆక్రమిస్తున్నారని, నకిలీ పత్రాలు సృష్టించడం ద్వారా సొంత స్థలం, ఇళ్లకు చెందిన వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొ న్నారు. అతనితోపాటు మరో నలుగుర్ని వెంటబెట్టుకుని తాను కబ్జా చేయాలనుకున్న వారి ఇళ్లకు వెళ్లి దౌర్జన్యం చేస్తున్నారని, వారి సామాన్లను బయట పడేస్తున్నారని తెలిపారు. తాను కొనుగోలు చేసిన ఇంటిని సైతం అదేవిధంగా ఆక్రమించాలని చూస్తున్నారని, పైగా రూ.3 లక్షలు డిమాండ్ చేస్తున్నారని, అతనిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలి కోరారు.

# గ్రీవెన్స్‌కు అర్జీల వెల్లువ

ప్రజాశక్తి-గుంటూరు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారవేదికలో అందిన ప్రతి పిటీషన్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే.ఖాజావలి అధి.కారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఒ ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, డిపిఓ సాయి కుమార్, డ్వామా పిడి శంకర్, స్టెప్ సిఈఓ చంద్ర ముని ప్రజల నుండి 290 ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్ర మంలో డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.సాయి కుమార్, ఎస్.ఈ పంచాయతీ రాజ్ బ్రహ్మయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కాలేజిలలో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్య పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి నారాయణరావు కోరారు. పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరారు. వైద్య, ఆరోగ్య ఖర్చులు పెరిగిపోయాయని, మందుల ధరలు అందుబాటులో ఉండట్లేదని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. 2018 జులై 1 నుండి రావాల్సిన డిఎ అరియర్లు, 11వ పిఆర్‌సి అరియర్లు విడుదల చేయాలని, 2019 జనవరి 12 నుండి పెన్షనర్లు సాధించుకున్న అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ 7 శాతం నుండి 10 శాతంకు, 12 నుండి 15శాతంకు పునరుద్ధరించాలని కోరారు. ఇహెచ్ఎస్ కింద హెల్త్ కార్డులపై అన్ని ఆసుపత్రుల్లో అన్ని వ్యాధులకూ వైద్యం అందించాలని, మెడియల్ రియంబర్స్‌మెంట్ మొత్తం రూ.2 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. 12వ పిఆర్‌సి కమిషన్ నియమించి ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఎలు విడుదల చేయాలని కోరారు.

## ఇండస్ట్రియల్ పార్క్‌లో అవకతవకలపై విచారణ జరపాలి..

గోరంట్లలోని ఇండస్ట్రియల్ పార్క్‌లో అవకతవకలు, రియల్ ఎస్టేట్ వ్యాపారంపై విచారణ జరపాలని రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ, అడ్వకేట్ ఎం.వెంకటేశ్వర్లు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. అక్కడ ఎలాంటి కమర్షియల్ అనుమతి లేకుండా సువర్ణ కన్వెన్షన్ హాల్, ఎల్‌జి షోరూం, 5 అంతుస్తుల భవనం, బజాజ్ చేతక్ షోరూం ఏర్పాటు చేశారన్నారు. ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఫైనల్ షోకాజు నోటీసులు ఇచ్చినా అక్రమాలు అగలేదని తెలిపారు. కావున అక్రమ వ్యాపారాలు అరికట్టి ఆయా కట్టడాలను కూల్చివేయాలని, కొన్ని సంవత్సరాల నుండి దోచు కున్న సొమ్మును రికవరీ చేయాలని కోరారు.

### తాగునీటి అక్రమ సరఫరాపై చర్యలు తీసుకోవాలి..

స్థానిక జిటి రోడ్డులోని పామ్ స్ప్రింగ్స్ అపార్ట్‌మెంట్‌కు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, కౌన్సిల్ ఆమోదం, కమిషనర్ ఉత్తర్వులు లేకుండా అక్రమంగా పైప్‌లైన్ ద్వారా తాగునీటి సరఫరా జరుగుతుందని ఎం.వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. కావున పైప్‌లైన్ వేసిన కాంట్రాక్టర్, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైన్ షాప్‌ను తొలగించాలి..

పాతగుంటూరు, మణిహోటల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌ను వెంటనే తొలగించాలని స్థానికులు అర్జీ అందచేశారు. గతంలో అనేక సార్లు ఫిర్యాదు చేయగా, వైన్‌షాప్ ఏర్పాటును రద్దు చేశారన్నారు. మళ్లీ ఈనెల 19న వైన్‌షాప్ తెరిచారన్నారు. స్థానికులు అందరం ఈషాప్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామన్నారు. షాప్‌నకు సమీపంలోనే పాఠశాల, మసీదు, మందిరం, చర్చి ఉన్నాయన్నారు. మందుబాబుల వల్ల మహిళలు, బాలికల రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. కావున వైన్‌షాప్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నిర్ణీత వ్యవధిలో శంకర్ విలాస్ బ్రిడ్జిని పూర్తిచేస్తాం

### భూములు అప్పగించిన వారికి చెక్కుల పంపిణీ సభలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

సెయింట్ జోసఫ్ ఆసుపత్రి వారికి చెక్కును అందిస్తున్న పెమ్మసాని చంద్ర శేఖర్, గల్లా మాధవి, కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు లో శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు చేసుకుంటామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలిపిన షాపుల యజమానులకు నగరపాలక సంస్థ కార్యాలయంలో చెక్కులు సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గుంటూరు నందివెలుగు బ్రిడ్జి 2014లో మంజూరు అయితే 2017 వరకు పనులు ప్రారంభం కాగా ఇప్పటివరకు పూర్తి కాలేదన్నారు. అయితే అంతకు భిన్నంగా శంకర్ విలాస్ బ్రిడ్జి మంజూరైన కొద్ది నెలలకే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల నందివెలుగు బ్రిడ్జి దాదాపు ఐదేళ్లపాటు నిలిచిపోయింది అన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధి కలిసి నెలల వ్యవధిలోనే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధమయ్యా రన్నారు. కొందరి కోసం ఈ వంతెన ఆగదన్నారు. ఆర్ఓబి కంట ఆర్ యు బి ముందుగా కట్టాలంటున్నారని ఇది సాధ్యం కాదని తెలిపారు. ఆర్ యు బి ఏర్పాటు చేయాలంటే పిల్లర్ల కోసం లోతైన గోతులు తీయాలని ఆ తర్వాత ఆర్ఓబి నిర్మాణం చేయడానికి మళ్లీ ఆర్.యు.బి.లో రాకపోకలు ఆపాలన్నారు. పిల్లర్ల నిర్మాణం అనేది భద్రతా కారణాల రీత్యా అసాధ్యం మన్నారు. కొంత మంది చేస్తున్న వాదన ప్రకారం నిర్మాణం చేస్తే అది ఫ్లై ఓవర్ అవుతుందని దానికి ఇంకా బడ్జెట్ అవసరము ఉంటుందని, అలాగే ఇంకా చాలా మంది వ్యాపారులు నష్టపోతారని అన్నారు. కేంద్రం ఆర్.వో.బి.కి మాత్రమే అనుమతి ఇచ్చిందన్నారు. ప్రజల భవిష్యత్ అవసరాల కోసం ప్రస్తుతం బ్రిడ్జి 430 మీటర్లు ఎత్తు ఉంటే, ఇప్పుడు 900 మీటర్లకు పొడవు పెంచి నిర్మిస్తున్నామని తెలిపారు. రాబోయే 50 ఏళ్లకు సరిపడా ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే ఈ ఆర్ వో బి నిర్మాణ లక్ష్యమని తెలిపారు. గతం కంటే ఎత్తును పెంచి 90 మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలందరికీ ఉపయోగపడేలా నిర్మించబోయే వంతెనను చూసిన తర్వాత అప్పటికి ఇబ్బందులు ఉంటే మాట్లాడొచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బి. రామాంజనేయులు ,కలెక్టర్ నాగలక్ష్మి మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మేయర్ షేక్ సజీల, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.